RNI-TELTEL/2017/72695

18 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :164

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



## భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు

అటవీశాఖ అధికారుల సూచన మేరకే భక్తులకు కర్రలు ఇవ్వాలని నిర్ణయం

దీనిపై సోషల్ మీడియాలో ట్రోల్ చేయడం సమంజసం కాదు

టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి

హైదరాబాద్(శుభ తెలంగాణ): తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తిరుమల తిరుపతి దేవస్థాన చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చెప్పారు. అర్ధరాత్రి 1.30 గంటలకు తిరుమల శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన బోనులో చిక్కిన చిరుతను టీటీడీ చైర్మన్

వివరాలు 2లో..

## ఓటు అడిగే నైతిక హక్కు వైయస్ఆర్‌సీపీకే ఉంది



హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రజలవద్దకు వెళ్లి ఓటు అడిగే నైతిక హక్కు వైయస్ఆర్‌సీపీ శ్రేణులకు మాత్రమే ఉందని, నాలుగేళ్లలో మన ప్రభుత్వం చేసిన మేలును ఇంటింటికీ వెళ్లి ధైర్యంగా చెప్పగలుగుతున్నామని వైయస్ఆర్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్

వివరాలు 2లో..

## విధులకు రేవంత్ రెడ్డి సెక్యూరిటీ సిబ్బంది డుమ్మా?

ఇటీవల పోలీసులపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో సెక్యూరిటీ సిబ్బంది గైర్హాజరు

రెండు రోజులుగా విధులకు సెక్యూరిటీ గైర్హాజరు

రేవంత్ రెడ్డికి ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలన్న కాంగ్రెస్ వర్గాలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సెక్యూరిటీ సిబ్బంది విధులకు డుమ్మా కొట్టారు. ఇటీవల పోలీసులపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో నిన్నటి నుండి సెక్యూరిటీ సిబ్బంది విధులకు హాజరుకావడం లేదు. దీంతో సెక్యూరిటీ లేకుండానే రెండు రోజులుగా ఆయన ప్రజల్లోకి వెళు‌న్నారు. అయితే రేవంత్ రెడ్డికి ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. పోలీసులపై చేసిన వ్యాఖ్యలకు గాను ఆయనపై నాగర్

వివరాలు 2లో..

# కాంగ్రెస్‌ను వెంటాడుతున్న బీసీ టికెట్ల గండం..

# ఇచ్చినా లొల్లే..ఇయ్యకున్నా లొల్లే..

34 సీట్లు ఇవ్వాలన్న రాహుల్ గాంధీ

31 సెగ్మెంట్లు ఎస్సీ, ఎస్టీలకు రిజ్వర్డ్

పాతనగరంలో 8 సీట్లపై ఆశలు లేనట్లే

46 సీట్లలో మిగతా నేతలు అడ్జెస్టవుతారా?

తెలంగాణ కాంగ్రెస్ లో అసెంబ్లీ టికెట్ల కాక



హైదరాబాద్(శుభ తెలంగాణ): కాంగ్రెస్ పార్టీని బీసీ టికెట్ల గండం వెంటాడుతోంది. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతి లోక్ సభ స్థానంలో రెండు అసెంబ్లీ టికెట్లను బీసీలకు కేటాయించాలని సూచించారు. ఈ లెక్కన 34 సీట్లు బీసీ సామాజిక వర్గానికి ఇవ్వాల్సి ఉంటుంది. 31 రిజర్వుడ్ సెగ్మెంట్లున్నాయి. వాటిలో ఎస్సీ 19, ఎస్టీ 12 నియోజకవర్గాలు. మొత్తం 65 సెగ్మెంట్లను పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాల్సి వస్తుంది. ఇవి పోను హైదరాబాద్ పాతనగరంలోని ఏడెనిమిది సెగ్మెంట్లలో ఎంఐఎం బలమైన శక్తిగా ఉంది. ప్రతి ఎన్నికల్లో ఏడు సెగ్మెంట్లలో మజ్లిస్ గెలుస్తూ వస్తోంది. ఇవి పోను మిగిలిన సెగ్మెంట్లు 46 మాత్రమే. పార్టీలోని బలమైన సామాజిక వర్గం ఈ 46 సీట్లలోనే తమ స్థానాలను వెతుక్కోవాల్సి వస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇది సాధ్యమేనా..? అన్నది పార్టీలో కాకరేపుతున్నది. పలు సెగ్మెంట్లలో బీసీ సామాజిక వర్గానికి చెందిన బలమైన లీడర్లు దొరకడం కష్టమన్న వాదన కూడా పార్టీ వర్గాల నుంచి వస్తోంది. ప్రస్తుత ఎన్నికల్లో గెలుపొందాలంటే అంగబలం, అర్థబలం అనేవి కూడా కీలకమనే వాదనను అదే పార్టీకి చెందిన కీలక నేత ఒకరు వినిపిస్తున్నారు. నిన్ననే అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించే కార్యక్రమానికి టీపీసీసీ శ్రీకారం చుట్టింది. అందులో బీసీలకు రూ. 25 వేలు దరఖాస్తు ఫీజుగా నిర్ణయించింది. ఎస్సీ, ఎస్టీల వద్ద ఎలాంటి రుసుము తీసుకోవడం లేదు. ఈ నె 25 వరకు దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీగా ప్రకటించింది. ఇందులో బీసీల నుంచి ఎన్ని దరఖాస్తులు వస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

**కింకర్తవ్యం**

రాహుల్ గాంధీ చెప్పినట్లుగా బీసీలకు 34 సీట్లు కేటాయిస్తే తమ సీట్లు గల్లంతవుతాయని భావిస్తున్న నేతలు కొందరు సర్వేల ఆధారంగా టికెట్లు కేటాయించాలనే వాదనను తెరమీదకు తెచ్చారు. కొన్ని జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించి బీసీ నాయకత్వం ఎదగలేదు. అక్కడ బీసీ ఫ్యాక్టర్ తో టికెట్లు కేటాయిస్తే ఓటమి ఖాయమనే వాదనను ఇతర సామాజిక వర్గాలకు చెందిన నేతలు తెరపైకి తెస్తున్నారు. మరో వైపు బీసీ సామాజికవర్గానికి చెందిన నేతలు పొన్నం ప్రభాకర్, మధుయాష్కీ తదితరులు జిల్లాల్లో సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అందరిదనే వాదనను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. రాహుల్ ఆదేశాలు పాటించడంతోపాటు బీసీ నేతలు నిర్వహిస్తున్న మీటింగ్ లకు బలం చేకూర్చేలా నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం మీద ఉంది. బీసీ సీట్ల విషయంలో నిర్ణయం తీసుకోవడం పీసీసీకి కత్తిమీద సాములా మారింది.

# చంద్రయాన్ 3 కీలక ఘట్టం సక్సెస్..

## రోవర్ నుంచి విక్రమ్ ల్యాండర్ విడిపోయింది.

అంతరిక్ష నౌక నుంచి విడిపోయిన ల్యాండర్ 'విక్రమ్'


డీబూస్టింగ్ తర్వాత.. తక్కువ కక్ష్యలోకి ల్యాండర్

ఈనెల 23న చంద్రుడి దక్షిణ ధృవం ఉపరితలంపై ల్యాండింగ్

హైదరాబాద్(శుభ తెలంగాణ): చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్ ఇవాళ (ఆగస్టు17న) విజయవతంగా విడిపోయింది. ల్యాండింగ్ ప్రక్రియలో భాగంగా విక్రమ్ (ల్యాండర్), ప్రజ్ఞాన్ (రోవర్) వేరు చేశారు ఇస్రో శాస్త్రవేత్తలు. చంద్రయాన్-3ని 153 కి.మీ %ఇ% 163 కి.మీ కక్ష్యలోకి మార్గనిర్దేశం చేసేందుకు ఇస్రో బుధవారం తెల్లవారుజామున చంద్రుడిపైకి వెళ్లే చివరి విన్యాసాన్ని పూర్తి చేయగా.. ఇవాళ ప్రొపల్షన్ మాడ్యూల్ నుండి విక్రమ్ (ల్యాండర్) ప్రజ్ఞాన్ (రోవర్)లతో కూడిన ల్యాండింగ్ మాడ్యూల్‌ను వేరు చేసే ప్రక్రియ విజయవంతంగా పూర్తియింది.

ఆగష్టు 23న ల్యాండింగ్ మాడ్యూల్ చంద్రుని ఉపరితలంపై దించే ప్రక్రియలో భాగంగా ఇస్రో గురువారం ల్యాండర్ విభజన ప్రక్రియను విజయవంతంగా ఇస్రో పూర్తి చేసింది. దీని తర్వాత విక్రమ్ ల్యాండర్ ను మళ్లీ దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఉంచాలి. విక్రమ్‌ను పెరిలున్ (చంద్రునికి

వివరాలు 2లో..



# ఎంఎస్ఎంఈలపై ప్రత్యేక దృష్టి



సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి

రాష్ట్రంలో కొత్తగానిర్మిస్తున్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష

రామాయపట్నం పోర్టు పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్న సీఎం

జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ మరో 40 రోజుల్లో సిద్ధం అవుతుందన్న అధికారులు

పర్యావరణ హిత విధానాలకు ఎంఎస్ఎంఈల్లో పెద్దపీట వేయాలన్న సీఎం

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఎంఎస్ఎంఈలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎంఎస్ఎంఈల ఉత్పత్తులకు మార్కెటింగ్‌పై దృష్టిపెట్టాలన్నారు. ఇతరదేశాల్లో ఎంఎస్ఎంఈల నిర్వహణ, నాణ్యమైన ఉత్పాదనల విధానాలను ఇక్కడ కూడా అమల్లోకి తీసుకురావాలని సూచించారు. వినూత్న ఉత్పాదనలు, సాంకేతిక పరిజ్ఞానం బదిలీపై దృష్టిపెట్టాలని సీఎం వైయస్ జగన్ ఆదేశించారు. రాష్ట్రంలో కొత్తగానిర్మిస్తున్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై క్యాంపు కార్యాలయంలో సీఎం వైయస్.జగన్ సమీక్ష నిర్వహించారు.

- పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనుల పురోగతిని సీఎంకు వివరించిన అధికారులు.
- రామాయపట్నం పోర్టు పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్న సీఎం.
- ఇప్పటికే సౌత్ బ్రేక్ వాటర్, నార్త్ బ్రేక్‌వాటర్

వివరాలు 2లో..

## తెలంగాణలో మద్యం దుకాణాల లైసెన్స్ లకు స్పందన మామూలుగా లేదు!



మద్యం దుకాణాల లైసెన్స్ లకు ఎక్సైజ్ శాఖ ప్రకటన

ఆగస్టు 4 నుంచి దరఖాస్తుల స్వీకరణ

ఆగస్టు 18తో ముగియనున్న గడువు

ఇప్పటివరకు 69,965 దరఖాస్తులు

ప్రభుత్వానికి రూ.1,399 కోట్ల ఆదాయం

వివరాలు 2లో..

## రూ.1100 కోట్ల భూమిని రూ.3.41 కోట్లకే కేసీఆర్ దోచేశారు

- కేసీఆర్ భూబకాసురుడని మండిపడిన షర్మిల
- కావాల్సింది కాజేయడం... ఆదాయం కోసం అమ్మేయడమే కేసీఆర్ దందా అని ధ్వజం
- ఎకరం రూ.100 కోట్లు పలికిన చోట 33 ఎకరాలను రూ.3 కోట్లకే తీసుకున్నారని ఆరోపణ
- కోర్టు మొట్టికాయలు వేసినా, జనం దుమ్మెత్తిపోసినా దొరగారిలో మార్పులేదని ఎద్దేవా




వివరాలు 2లో..

## బెంగళూరులో కూడా కరెంట్ కోతలున్నాయి

కాంగ్రెస్ మూడుగంటల కరెంట్ అంటోందన్న మంత్రి

బీజేపీ మోటార్లు పెడతామని చెబుతోందని హరీశ్ రావు విమర్శ

దేశం ఇప్పుడు తెలంగాణ వైపు చూస్తోందన్న హరీశ్ రావు



వివరాలు 2లో..

# ఎంఎస్ఎంఈలపై ప్రత్యేక దృష్టి

- మొదటి పేజీ తరువాయి

పనులు దాదాపుగా పూర్తయ్యాయన్న అధికారులు.

- సెప్టెంబరుకల్లా డ్రెడ్జింగ్, రెక్లిమేషన్ పనులు పూర్తవుతాయన్న అధికారులు.
- రామాయపట్నం తొలిదశలో నాలుగు బెర్తులు ఏర్పాటు, తద్వారా ఏడాదికి 34 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో రవాణా లక్ష్యమని వివరించిన అధికారులు.
- అంతిమంగా రామాయపట్నంలో 19 బెర్తులు, 138 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో రవాణా లక్ష్యంగా నిర్మాణం కానున్న పోర్టు.
- రామాయపట్నం పోర్టు అన్నిదశలలో కలిపి మొత్తం నిర్మాణ వ్యయం అంచనా రూ. 3,736 కోట్లు ఖర్చు.

**మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను వివరించిన అధికారులు.**

తొలిదశలో నాలుగు బెర్తులు ఏర్పాటు.
తద్వారా తొలివిడత కింద 35 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో రవాణా.
అంతిమంగా 16 బెర్తులతో, 115 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో రవాణా సామర్ధ్యంతో నిర్మాణం కానున్న మచిలీపట్నం పోర్టు.
మచిలీపట్నం పోర్టు అన్నిదశలలో కలిపి మొత్తం నిర్మాణ ఖర్చు రూ. 5,155 కోట్లు.
ప్రస్తుతం పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని తెలిపిన అధికారులు.
నార్త్ బ్రేక్ వాటర్, సౌత్ బ్రేక్ వాటర్ పనులు కొనసాగుతున్నాయన్న అధికారులు.
గ్రౌండ్ ఇంప్రూవ్‌మెంట్ పనులు కూడా కొనసాగుతున్నాయన్న అధికారులు.
శ్రీకాకుళం జిల్లా మూలపేటలో పోర్టు నిర్మాణ పనుల ప్రగతిని వివరించిన అధికారులు.
సౌత్ బ్రేకింగ్ వాటర్ పనులు ప్రారంభమయ్యామన్న అధికారులు.
మూలపేట పోర్టులో తొలిదశ కింద 4 బెర్తులు ఏర్పాటు.
చురుగ్గా జరుగుతున్న 1, 2 బెర్తుల నిర్మాణ పనులు.
తొలిదశలో ఏడాదికి 23 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో రవాణా.
అంతిమంగా 10 బెర్తులు ఏర్పాటు, ఏడాదికి 83 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో రవాణా సామర్థ్యం.
మూలపేట పోర్టు అన్ని దశలలో కలిపి మొత్తం నిర్మాణ వ్యయం రూ.4,361 కోట్లు.
కాకినాడ గేట్‌వే పోర్టు లిమిటెడ్ నిర్మాణ పనుల ప్రగతిని సీఎంకు వివరించిన అధికారులు.
ఫేజ్ -1 కింద మూడు బెర్తుల ఏర్పాటు.
తొలిదశలో ఏడాదికి 16 మిలియన్ మెట్రిక్ టన్నుల రవాణా సామర్థ్యం.
మొత్తంగా 60 మిలియన్ మెట్రిక్ టన్నుల రవాణాకు విస్తరణ.
ఇప్పటికే 1.1 కిలోమీటర్ల మేర సౌత్ బ్రేక్ వాటర్ నిర్మాణ పనులు.
కేజీపీఎల్ మొత్తం అన్నిదశలలో కలిపి నిర్మాణ వ్యయం రూ.2,123 కోట్లు.
ఫిషింగ్ హార్బర్ల నిర్మాణంపైనా సమీక్ష నిర్వహించిన సీఎం.

**10 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనులపై సమీక్ష.**

తొలిదశలో నిర్మిస్తున్న ఉప్పాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాలపై సమీక్షించిన సీఎం.
జువ్వలదిన్నెలో 86 శాతం పనులు పూర్తి, నిజాంపట్నంలో 62 శాతం, మచిలీపట్నంలో 56.22 శాతం, ఉప్పాడలో 55.46శాతం పనులు పూర్తి.
జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ మరో 40 రోజుల్లో సిద్ధం అవుతుందన్న అధికారులు.
మొదటి దశలో అన్ని ఫిషింగ్ హార్బర్లు డిసెంబర్‌కల్లా పూర్తవుతాయన్న అధికారులు.
మొదటి దశలోనే మంచినీళ్లపేట ఫిషింగ్ హార్బర్ నిర్మాణాన్ని పూర్తిచేసేలా తగిన చర్యలు తీసుకోవాలన్న సీఎం.
రెండోదశలో బుడగట్లపాలెం, పూడిమడక, కొత్తపట్నం, ఓడరేవు, బియ్యపుతిప్పలో పిషింగ్ హార్బర్ల నిర్మాణం.
మొత్తంగా 10 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం.
ఫిష్ ల్యాండ్ సెంటర్లు
ఇవికాక నెల్లూరు జిల్లా నేలటూరులో జెట్టీ నిర్మాణం, భీమిలి, అనకాపల్లి జిల్లా రాజయ్యపేట, విజయనగరం జిల్లా చింతపల్లి, తిరుపతి జిల్లా రాయదరువు, అనకాపల్లి జిల్లా దొండవాక, కాకినాడ జిల్లా ఉప్పులంకలో ఫిష్‌ల్యాండింగ్ సెంటర్ల ఏర్పాటు.

**ఎంఎస్ఎంఈలపైనా సమీక్ష.**

సీఎం ఆదేశాలమేరకు ఎంఎస్ఎంఈల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు.
ఎంఎస్ఎంఈలకు చేయూతనివ్వనున్న ప్రభుత్వం.

**ఈ సందర్భంగా సీఎం ఏమన్నారంటే:**

ఎంఎస్ఎంఈలపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్న సీఎం.
ఎంఎస్ఎంఈల ఉత్పత్తులకు మార్కెటింగ్‌పై దృష్టిపెట్టాలన్న సీఎం
ఇతరదేశాల్లో ఎంఎస్ఎంఈల నిర్వహణ, నాణ్యమైన ఉత్పాదనల విధానాలను ఇక్కడకూడా అమల్లోకి తీసుకురావాలన్న సీఎం.
వినూత్న ఉత్పాదనలు, సాంకేతిక పరిజ్ఞానం బదిలీపై దృష్టిపెట్టాలన్న సీఎం.
ఎంఎస్ఎంఈలకు తక్కువ ధరలతో విద్యుత్ అందించడంతో పాటు, రుణాలు కూడా తక్కువ వడ్డీలకు ఇవ్వగలిగితే అవి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోగలవన్న సీఎం.
అలాగే ప్రపంచవ్యాప్తంగా మార్కెటింగ్ సౌకర్యంతోపాటు, అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అందించగలగాలన్న సీఎం.
దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి.. ఆమేరకు విధానాలను తీసుకురావడంద్వారా ఎంఎస్ఎంఈలకు చేయూతనిచ్చేలా కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలన్న సీఎం.
పర్యావరణ హిత విధానాలకు ఎంఎస్ఎంఈల్లో పెద్దపీట వేయాలన్న సీఎం.
హ్యాండ్‌లూమ్స్, గ్రానైట్ రంగాల్లో ఎంఎంస్ఎంఈలను క్లస్టర్లుగా విభజించాలన్న సీఎం.
ఎంఎస్ఎంఈలను క్లస్టర్లగా విభజించగలిగితే అక్కడ మౌలికసదుపాయాల వృద్ధి తదితర అంశాలపై మరింత దృష్టిపెట్టేందుకు వీలుంటుందన్న సీఎం.

# బెంగళూరులో కూడా కరెంట్ కోతలున్నాయి

కాంగ్రెస్ 3 గంటల కరెంట్ అంటోందని, బీజేపీ మోటార్లు పెడతామని చెబుతోందని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం 24 గంటల కరెంట్ ఇస్తోందని మంత్రి హరీశ్ రావు అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గంలో 30 పడకల ఆసుపత్రిని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి తెలిసిందే ధరలు పెంచడమే అన్నారు. కానీ కేసీఆర్ పేదలకు నిధులు పంచుతాడన్నారు.
కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం ఆరోగ్య తెలంగాణగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు రాష్ట్రంలో 17వేల పడకలు ఉంటే ఇప్పుడు 50వేల పడకలు ఉన్నాయన్నారు. నాడు తెలంగాణలో మూడు మెడికల్ కాలేజీలు ఉస్మానియా, గాంధీ, వరంగల్ ఎంజీఎం ఉండేవని, ఇప్పుడు 33 జిల్లాలకు 33 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్నాయన్నారు. ఇప్పుడు దేశమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు బాగు చేసుకున్నామని, కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని కాపీ కొట్టిందన్నారు. రైతుబంధును కాపీ కొట్టి పీఎం కిసాన్ అని పేరు పెట్టారన్నారు. మిషన్ భగీరథను కాపీ కొట్టి హర్ ఘర్ కో జల్ అని పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీయేమో మూడు గంటల విద్యుత్ అంటోందని, బీజేపీ మీటర్లు పెట్టాలని చెబుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం మీటర్లు పెట్టనందుకు రూ.35 వేల కోట్లను కేంద్రం ఆపిందని ఆరోపించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఎనిమిది గంటల కరెంట్ ఇవ్వలేకపోతోందని, బెంగళూరు నగరంలోను కరెంట్ కోతలు ఉన్నాయన్నారు. కానీ తెలంగాణలో 24 గంటల కరెంట్ ఇస్తున్నట్లు చెప్పారు. బీజేపీ గ్యాస్ సహా అన్ని ధరల్ని పెంచుతోందన్నారు. కానీ మనం ఆడపిల్లల పెళ్లికి కల్యాణ లక్ష్మి, కాన్పుకు వెళ్తే కేసీఆర్ కిట్ ఇస్తున్నామన్నారు.

# రేపు చంద్రబాబు నివాసం నుంచి లోకేశ్ యువగళం పాదయాత్ర

**సొంత నియోజకవర్గం మంగళగిరిలో లోకేశ్ యువగళం**

**నేడు వివిధ ప్రాంతాల్లో పాదయాత్ర... పలువర్గాలను కలిసిన టీడీపీ యువనేత**

**రేపు కోర్టుకు హాజరు కానున్న లోకేశ్... పాదయాత్రకు ఒకరోజు విరామం**

**ఆగస్టు 19న విజయవాడలో ప్రవేశించనున్న లోకేశ్ యువగళం**



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తన సొంత నియోజవకర్గం మంగళగిరిలో యువగళం పాదయాత్ర నిర్వహించారు. నేడు యర్రబాలెం క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన లోకేశ్ పాదయాత్ర డోలాస్ నగర్, ప్రకాష్ నగర్, నులకపేట, సాయిబాబా గుడి, సలామ్ సెంటర్, గేట్ సెంటర్, ఎన్టీఆర్ విగ్రహం, అంబేద్కర్ విగ్రహం, ఉండవల్లి సెంటర్ మీదుగా కరకట్ట సమీపంలోని చంద్రబాబు నివాసం వద్ద విడిది కేంద్రానికి చేరుకుంది.
లోకేశ్ కు రేపు కోర్టు పని ఉన్నందున యువగళం పాదయాత్రకు 18వ తేదీన తాత్కాలిక విరామం ప్రకటించారు. లోకేశ్ తిరిగి 19వ తేదీ సాయంత్రం చంద్రబాబు నివాసం నుంచి యాత్ర ప్రారంభించి, ప్రకాశం బ్యారేజి మీదుగా విజయవాడ నగరంలోకి అడుగుపెడతారు.

**జగన్ ఫిష్ ఆంధ్రతో యువత భవిత ఫినిష్!**

నులకపేటలో ఫిష్ ఆంధ్ర మార్టు వద్ద సెల్ఫీ దిగిన లోకేశ్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. "ఇది మంగళగిరి నియోజకవర్గం నులకపేటలో జగన్ రెడ్డి గారు ఏర్పాటుచేసిన ఫిష్ ఆంధ్ర దుకాణం. నేతిబీరలో నెయ్యి లేనట్లే... ఫిష్ ఆంధ్రలో కూడా చేపలు మాత్రం కనపడవు. పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలివ్వడం చేతగాని జగన్... చదువుకున్న యువకులతో చేపలు, మాంసం దుకాణాలు పెట్టించాడు.
చంద్రబాబు పాలనలో కియా, టీసీఎల్, ఫాక్స్ కాన్, సెల్ కాన్ లాంటి సంస్థలను రప్పించి లక్షలాదిమందికి ఉద్యోగాలిస్తే... సైకో పాలనలో ఉన్న పరిశ్రమలను తరిమేసి యువత భవితను చీకటిమయం చేశారు. విధ్వంసకుడి అరాచకానికి, విజనరీ లీడర్ కు ఉన్న తేడా గమనించారా? అంటూ లోకేశ్ వ్యాఖ్యానించారు.

**మాది హ్యూమనిజం... మీది ఫ్యాక్షనిజం!**

పేదోళ్ల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ల రద్దుతో సైకో ముఖ్యమంత్రి అభాగ్యుల నోటి దగ్గర కూడు లాగేస్తే, సొంత నిధులతో మేం అన్నార్తుల ఆకలి తీరుస్తున్నాం అని లోకేశ్ వెల్లడించారు. "ఈ ఫోటోలో కన్పిస్తున్నది మంగళగిరి నియోజకవర్గం నులకపేటలో నేను ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్.
పేదలు కడుపు నిండా పట్టెడన్నం తింటే ఓర్చుకోలేని జగన్... వేదికలపై మాత్రం నేను పేదవాడి పక్షమంటాడు. జగన్ రెడ్డి సిద్ధాంతం పచ్చినెత్తురు తాగే ఫ్యాక్షనిజమైతే... మాది సకలజనులు సుభిక్షంగా ఉండాలనే హ్యూమనిజం" అని ఉద్ఘాటించారు.

**లోకేశ్ సమక్షంలో సైకిలెక్కిన మరో 300 కుటుంబాలు**

మంగళగిరి నియోజకవర్గంలో కీలక నేతలంతా వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరుతున్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా... గురువారం డాన్ బాస్కో స్కూల్ వద్ద విడిది కేంద్రంలో పలువురు వైసీపీ నేతలు లోకేశ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.
నిడమర్రు గ్రామానికి చెందిన పాములపాటి వీరశివారెడ్డి, తాడేపల్లికి చెందిన సూరెడ్డి వెంకటరెడ్డి, కె.నాగేశ్వరావు టీడీపీ కండువా కప్పుకున్నారు. నవులూరుకు చెందిన ఏపూరి సురేష్ నాయుడు, పంచల సువార్త, వేమూరు ప్రణయ్, యర్రబాలెం గ్రామానికి చెందిన దూళ్ల శేషు గోపయ్య వీరితో పాటు మంగళగిరి పట్టణానికి చెందిన 13వ వార్డు, తాడేపల్లిలోని 2, 5, 7, 23వ వార్డులు, నవులూరు, కృష్ణాయపాలెం, యర్రబాలెంకు చెందిన సుమారు 300 పైగా కుటుంబాల వారు చేరారు.

**వీరందరికీ లోకేశ్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.**

**మహిళపై విధి పగబడితే లోకేశ్ అన్న దారి చూపాడు!**

ఆమె పేరు షేక్ రెహానా, తాడేపల్లిలో నివాసముంటోంది. ఏడాది క్రితం భర్తను కోల్పోయింది. చంటి బిడ్డతో ఏంచేయాలో పాలుపోని స్థితిలో స్థానిక నాయకుల ద్వారా తమ కష్టాలను లోకేశ్ కు విన్నవించుకుంది. లోకేశ్ పాదయాత్రకు బయలుదేరే నెల ముందు ఆమెకు టిఫిన్ బండి సమకూర్చారు.
యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేశ్ ఆకస్మికంగా రెహానా టిఫిన్ బండి వద్దకు రావడంతో ఆమె ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మీ దయతో ప్రస్తుతం నెలకు రూ.30 వేలు సంపాదిస్తూ, కుటుంబాన్ని పోషిస్తున్నానని ఆనందంగా చెబుతూ ఆమె లోకేశ్ కు అల్పాహారాన్ని అందజేసింది. గతంలో రూ.300 వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు రూ.800 అయిందని చెప్పింది. తాను నివసించే ఇంటికి పట్టాలేదని తెలిపింది. టీడీపీ అధికారంలోకి రాగానే ఇంటిపట్టాతోపాటు ఇల్లు కూడా నిర్మించి ఇస్తామని చెప్పి లోకేశ్ ముందుకు సాగారు.

# చంద్రయాన్ 3 కీలక ఘట్టం సక్సెస్..

- మొదటి పేజీ తరువాయి

అత్యంత సమీప స్థానం) 30కిమీ, అపోలూన్ (చంద్రునికి అత్యంత దూరపు స్థానం) 100కిమీ ఉన్న కక్ష్యలో ఉంచే డి-బూస్ట్ విన్యాసాలు తర్వాత అంతిమంగా ల్యాండింగ్ జరుగుతుంది. ల్యాండింగ్‌లో అత్యంత కీలకమైన 30కిమీ %ఇ% 100కిమీ కక్ష్యను చేరుకున్న తర్వాత..ల్యాండర్ వేగాన్ని 30కిమీ ఎత్తు నుంచి తుది ల్యాండింగ్‌కు తగ్గించే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఆగస్ట్ 23న విక్రమ్ చివరి అవరోహణకు ముందు అంతరిక్ష నౌక క్షితిజ సమాంతర ధోరణిని నిలువుగా మార్చాల్సిన దశను విజయవంతం చే యాల్సి ఉందని ఇస్రో చైర్మన్ సోమ్?నాథ్ తెలిపారు. బుధవారం నాటికి చంద్రయాన్-3 33 రోజులు పూర్తి చేసుకుంది. జూలై 14న ప్రయోగించిన తర్వాత, చంద్రయాన్-3 జులై 15 ,25 మధ్య ఐదు భూ-ఉపరితల విన్యాసాలను పూర్తి చేసింది. ఇది భూమికి అత్యంత దూరంలో ఉన్న ట్రాన్స్-లూనార్ ఇంజెక్షన్ (%టూ×%) వద్ద దాని ఎత్తును 1.2-లక్ష-కిమీ కంటే ఎక్కువ ఎత్తుకు పెంచింది. ఆగష్టు 1న లూనార్ ఆర్బిట్ ఇన్సర్షన్ (%టూ×%)కి ముందు దాదాపు 3.6-లక్షల - కి.మీ ఎత్తులో చంద్రుని వైపు ఒక మార్గంలో ఉంచబడింది. ఆగస్టు 5న చంద్రుని చుట్టూ దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఉంచారు ఇస్రో శాస్త్రవేత్తలు. బుధవారం దాని అపోల్యూన్ (చంద్రునికి అత్యంత దూరపు స్థానం)ను క్రమంగా తగ్గించారు.

# విధులకు రేవంత్ రెడ్డి సెక్యూరిటీ సిబ్బంది డుమ్మా?

- మొదటి పేజీ తరువాయి

కర్నూలులో కేసు నమోదయింది.రేవంత్ రెడ్డి రెండు నెలల క్రితమే తనకు సెక్యూరిటీ కావాలని కోర్టును ఆశ్రయించారు. తొలుత 4 ప్లస్ 4 గన్ మెన్ ఉండగా, ఇటీవల ప్రభుత్వం దానిని 2 ప్లస్ 2కు కుదించింది. తాజాగా, నిన్నటి నుండి మిగిలిన సెక్యూరిటీ సిబ్బంది కూడా గైర్హాజరైంది.

# తెలంగాణలో మద్యం దుకాణాల లైసెన్స్‌లకు స్పందన మామూలుగా లేదు!

తెలంగాణలో మద్యం దుకాణాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తున్న సంగతి తెలిసిందే. మద్యం దుకాణాల లైసెన్స్ పొందేందుకు ఎక్సైజ్ శాఖ ప్రకటన ఇవ్వగా, భారీగా స్పందన వస్తోంది. ఇవాళ ఏకంగా 25,925 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటివరకు మొత్తం 69,965 దరఖాస్తులు వచ్చాయి.
2021లో కేవలం దరఖాస్తుల ద్వారానే ప్రభుత్వానికి రూ.1,357 కోట్లు రాగా, ఈసారి అంతకంటే ఎక్కువ ఆదాయం లభించింది. ఈ ఏడాది దరఖాస్తుల ద్వారా రూ.1,399 కోట్ల ఆదాయం వచ్చింది. దరఖాస్తుల స్వీకరణకు రేపు (ఆగస్టు 18) కాగా, చివరి రోజున దరఖాస్తులు వెల్లువెత్తే అవకాశం ఉంది. తెలంగాణలో 2,620 మద్యం దుకాణాల ఏర్పాటుకు ఈ నెల 4 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. దరఖాస్తు రుసుం కింద అభ్యర్థుల నుంచి రూ.2 లక్షలు వసూలు చేస్తున్నారు.

# భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు

- మొదటి పేజీ తరువాయి

భూమన, ఈవో ధర్మారెడ్డి, అటవీ శాఖ అధికారులు పరిశీలించారు. అనంతరం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. బోనులో చిక్కింది మగ చిరుతగా అటవీ శాఖ అధికారులు నిర్ధారించారని చెప్పారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, భక్తులకు నడకదారిలో భద్రత కల్పిస్తూనే చిరుతను బంధించే చర్యలు చేపట్టామని వివరించారు. అటవీశాఖ అధికారుల సూచనతోనే భక్తులకు కర్రలు ఇవ్వాలని నిర్ణయించామని, కర్రలు ఇవ్వడంపై సోషల్ మీడియాలో ట్రోల్ చేయడం సమంజసం కాదన్నారు. ఆపరేషన్ చిరుతను కొనసాగిస్తామని, మరిన్ని చిరుతలను బంధించేలా కార్యచరణ రూపొందిస్తామని టీటీడీ చైర్మన్ చెప్పారు.

# ఓటు అడిగే నైతిక హక్కు వైయస్ఆర్‌సీపీకే ఉంది

- మొదటి పేజీ తరువాయి

కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఏ నాయకుడైనా ఓ జిల్లాకు వెళ్లినప్పుడు మేం ఇక్కడ చేసిన పనులివి! చేయబోయే పనులివి!! అని చెప్పుకుంటాడని, మొన్న జిల్లాకు చంద్రబాబు వచ్చినప్పుడు కొన్ని చోట్ల ఆగకుండా వెళ్లిపోయాడని, ఆయన హయాంలో ఏం చేశారో చెప్పుకోలేక అధికార పార్టీ నేతలపై విమర్శలకు పరిమితమవుతున్నారని విమర్శించారు. విజయనగరం జిల్లా ఎస్ కోట నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ వైవీ సుబ్బారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు మాటలతో కాలక్షేపం చేసే నాయకుడైతే..ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తన చేతలతో మేలైన పాలన అందిస్తున్నారని, అటువంటి యువనేతకు మరింత మద్దతిస్తే అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజారంజక పాలన చూసి ఓర్వలేని చంద్రబాబు అండ్ టీడీపీ టీమ్ తెల్లవారు లేచినప్పటి నుంచి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఏవిధంగా అభాసు పాలు చేయాలని చూస్తున్నారే తప్ప.. వారి హయాంలో జరిగిన మోసపూరిత పాలనపై ఎందుకు పెదవి విప్పడం లేదని ప్రశ్నించారు. ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన డ్వాక్రా రుణాల మాఫీ హామీని అమలు చేయలేకపోయారని విమర్శించారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో వైయస్ఆర్ ఆసరా పేరిట డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తూ మహిళల ఆర్థిక స్వావలంబనకు పెద్దపీట వేస్తున్న విషయాన్ని ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వైయస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనను వేలెత్తి చూపించే అర్హత టీడీపీ లేదన్నారు.

# రూ.1100 కోట్ల భూమిని రూ.3.41 కోట్లకే కేసీఆర్ దోచేశారు

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ భూబకాసురుడని, అడిగేవారు లేరని ప్రభుత్వ భూములపై దొర ఇష్టారాజ్యం నడుస్తోందని విమర్శించారు. కావాల్సింది కాజేయడం.. ఆదాయం కోసం అమ్మేయడం ఇది కేసీఆర్ వచ్చినప్పటి నుండి నడుస్తోన్న దందా అన్నారు. తనకు నచ్చిన ధరకు కబ్జాలు చేస్తూ ప్రజలకు మాత్రం కాంపిటీషన్ పెడుతున్నారని ధ్వజమెత్తారు.
జిల్లాల్లో పార్టీ కార్యాలయల పేరిట రూ.1000 కోట్ల విలువ చేసే 33.72 ఎకరాల భూములను రూ.3 కోట్లకే అప్పనంగా కొట్టేశారని ఆరోపించారు. ఎకరం రూ.100 కోట్లు పలికే కోకాపేటలో దొర గారి భారతీయ భవన్ కోసం పదకొండు ఎకరాలను రూ.3.41 కోట్లకే దోచేశారన్నారు. రూ.1,100 కోట్ల విలువ చేసే భూమిని అప్పనంగా పార్టీ కార్యాలయానికి లాక్కున్నారన్నారు. ప్రభుత్వ పనులకు పనికొచ్చే భూములన్నీ దొరగారి సొంత పార్టీ అవసరాలకు, ఆయన బినామీలకు ఉపయోగపడుతున్నాయని మండిపడ్డారు. కోర్టు మొట్టికాయలు వేసినా, జనం దుమ్మెత్తిపోసినా తుడుచుకొని వెళ్తున్నారన్నారు.
ఇంత జరిగినా దొరగారిలో మార్పు లేదన్నారు. కేసీఆర్ పార్టీ కోసం రాయించుకున్న అత్యంత విలువైన కోకాపేట భూములను వెంటనే ప్రభుత్వపరం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎకరం రూ.100 కోట్ల లెక్కించి మీ పార్టీ ఖాతాలో మూలుగుతున్న రూ.12 వందల కోట్లలో రూ.1,100 కోట్లు ప్రభుత్వానికి చెల్లించాలన్నారు.

# ప్రభుత్వం అన్ని విధాలా సహాయం చేయాలి:రుద్రరాజు



**శుభ తెలంగాణ :**ప్రభుత్వం బాధిత బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అన్నారు. గురువారం దర్శి మండలం బొట్లపాలెంలో అమానవీయ దాడికి గురైన మహిళను పరామర్శించారు. ఈ సందర్భంగా ఘటనపై ఆమెను అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కదిరి భవానితో పాటు జిల్లాలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కదిరి బాబురావు విద్యాసంస్థలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

- ప్రతి ఏడాది ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న కదిరి బాబురావు విద్యాసంస్థలు



**శుభ తెలంగాణ :**విద్యాసంస్థలు స్థాపించిన నాటినుండి నేటివరకు కదిరి బాబురావు వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాలలు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాయని సెక్రెటరీ %ఒ%కరస్పాండెంట్ కదిరి పార్థసారథి అన్నారు.గురువారం స్థానిక వ్యవసాయ కళాశాలలోని సమావేశ మందిరంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంత రైతులకు పంటలకు సంభందించిన సలహాలు ,సూచనలు ఇచ్చేందుకు గ్రామీణ ప్రాంతమైన శీలంవారిపల్లి గ్రామంలో కదిరి బాబురావు కృషితో 2016లో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.తమ కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు విధ్యార్థులకు ఏటువంటి లోటు లేకుండా మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. విధ్యార్థులు మంచి ఫలితాలు సాధించి కళాశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. ముందుగా విధ్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేసారు.వ్యవసాయ ఉద్యాన కళాశాలల డీన్స్ డాక్టర్ నున్నా త్రిమూర్తులు, డాక్టర్ పి వీరన్న గౌడ్ మాట్లాడుతూ 2019 వ బ్యాచ్ వ్యవసాయ కళాశాల విధ్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయం అన్నారు.కళాశాలలో చదువుతున్న విధ్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విధ్యార్థులు ఉన్నతికి సంభందించిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ నున్నా త్రిమూర్తులు, ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, కె వి యన్ ఎల్ స్కూల్ ప్లస్ చైర్మన్ ఇరగని చలపతి రావు, మాజీ ఎంపిటిసి మూరం కాశిరెడ్డి, ఉప సర్పంచ్ టి బాబురావు,పట్నం తిరుపతయ్య,నున్నా నారాయణ,అధ్యాపక సిబ్బంది,అద్యాపకేతర సిబ్బంది,విద్యార్దులు, తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగ శ్రీనివాసరావు గారి జన్మదిన వేడుకలు



**శుభ తెలంగాణ :**ప్రత్తిపాటి పుల్లారావు గారి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి, ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు, గంగ శ్రీనివాసరావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వారి చేత కేక్ కట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు..

# వేద స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**శుభ తెలంగాణ ::**స్థానిక చిలకలూరిపేట లోని వేద స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వందేమాతరం తో ప్రారంభమైనది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకావిష్కరణ చేశారు. విద్యార్థుల గౌరవ వందనమును స్వీకరించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఎన్ సి సి విద్యార్థుల కవాతులు చేసిన విన్యాసాలు అందరినీ అలరించాయి. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారి విద్యార్థిని విద్యార్థులు వేసిన జాతీయ నాయకుల వేషధారణలు , ఉపన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీగిరి పెర్సీ స్వరూపగ విద్యార్థులను ఉద్దేశించి ఈనాటి స్వాతంత్ర్యము అనేక వీరుల త్యాగ ఫలితం వీరుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవడం మన అందరి కర్తవ్యం అని తెలిపారు. అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్య దీప్తి స్వాతంత్ర్య దినోత్సవ గొప్పతనాన్ని తెలియజేస్తూ నేటి స్వాతంత్ర్యము అనేక త్యాగధనులు తమ మాన, ధన, ప్రాణాలను తృణప్రాయముగా భావించి మనకు స్వాతంత్రాన్ని సిద్ధింప చేశారు. ఆ మహనీయులు మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్ అనేక వీరుల సమిష్టి కృషి ఫలితంగా ఈనాటి స్వాతంత్రం వారి అడుగుజాడలలో మనము నిలిచి మన దేశ గౌరవాన్ని కాపాడాలి అని తెలియజేశారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, పాటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తదనంతరం విద్యార్థులందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.వాణి ఉపాధ్యాయ బృందం మరియు ఇతర సిబ్బంది పాల్గొని విద్యార్థులందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు .

# తెలంగాణలో ఘనంగా రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ 10 శాఖలు ప్రారంభం.....



**సికింద్రాబాద్,ఆగస్టు17,(శుభ తెలంగాణ)**సికింద్రాబాద్ పారడైజ్ సర్కిల్ లో ఏర్పాటు చేసిన రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాలయంను ప్రారంభించిన రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఒకే రోజు రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ 10 శాఖలను ప్రారంభించటం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్న యువతకు ఇలాంటి అద్భుత అవకాశం కల్పించిన రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అడ్వకేట్ జార్జ్ జాన్ వాలెట్ కి తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం, యువత తరపున కృతజ్ఞతలు అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు పారిశ్రామిక వేత్త డా" హరి ఇప్పనపల్లి మాట్లాడుతూ రిచ్ మాక్స్ గోల్డ్ కంపెనీ ఏర్పాటు చేసిన ఈ శాఖల ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాక తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కంపెనీ భాగస్వామ్యం అవుతుందని తెలిపారు.స్థానిక కార్పొరేటర్ చీరా సుచిత్ర శ్రీకాంత్ మాట్లాడుతూ రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించడం ద్వారా స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిన కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జాన్ వాలెట్ కి రుణపడి ఉంటామని తెలియజేశారు. కంపెనీ కార్యకలాపాలలో, అభివృద్ధి, విస్తరణకు ప్రభుత్వం తరుపున మా వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అడ్వకేట్ జార్జ్ జాన్ వాలెట్ వర్చువల్ పద్దతిలో మాట్లాడుతూ తెలంగాణనుఅభివృద్ధి చేయడమే రిచ్మ్యాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ ఫిన్వెస్ట్ లక్ష్యం అన్నారు.భవిష్యత్ లో రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ తెలంగాణ రాష్ట్రం అంతట విస్తరించబోతుందని తెలిపారు.రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాలయం, రీజినల్ శాఖను సికింద్రాబాద్ పారడైజ్ సర్కిల్ లో ఏర్పాటు చేశామన్నారు. మిగిలిన 9 శాఖలను సూర్యాపేట, కమ్మం, కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, సిద్దిపేట లో వర్చువల్ పద్ధతిలో ప్రారంభిచినట్లు తెలియజేసారు.ఈ సమావేశంలో రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ డైరెక్టర్ శ్రీ జాలీ సి ఎం, సేల్స్ హెడ్ శ్రీ ప్రవీణ్ బాబు, జోనల్ మేనేజర్ మిస్టర్.అలెక్స్ జోసెఫ్, తెలంగాణ రీజినల్ మేనేజర్ ఉపేందర్, రిచ్మాక్స్ తెలంగాణ కో-ఆర్డినేటర్ సి.హెచ్ భద్ర, రాష్ట్రంలోని వివిధ శాఖల మానేజర్స్, టాక్స్ ఫైలింగ్ సీఈఓ శ్రీనివాస్, ఇండియన్ బ్లాక్ కమేండర్ ట్రైనర్ శ్రీనివాస్ రెడ్డి, సత్యవతి, విజయ, ప్రపంచ పర్యావరణ పరిరక్షణ సంస్థ సభ్యులు ప్రశాంత్, రాజేష్ గౌడ్, రామకృష్ణ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రీ సర్వే స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ ను పరిశీలించిన పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్



**శుభ తెలంగాణ :**పల్నాడు జిల్లా సంయుక్త కలెక్టర్ గురువారం చిలకలూరిపేట మండలం గోవిందపురం గ్రామం నందు జరుగుతున్న స్టోన్ ప్లాంటేషన్ తీరును పరిశీలించారు. ఇప్పటి వరకు గొట్టిపాడు, కుక్క పల్లివారిపాలెం, మానుకొండ వారి పాలెం, చిన్న పసుమర్రు, కంతేటి వారి కండ్రిక, వేలూరు, తాతపూడి, గోవిందపురం, పోతవరం, బొప్పూడి, రాజాపేట గ్రామములలో రీ సర్వే ప్రక్రియ పూర్తి అయినది. సదరు రీ సర్వే ప్రక్రియ పూర్తి అయిన గ్రామములలో ఇప్పటికే గొట్టిపాడు, కంతేటి వారి కండ్రిక, చిన్న పసుమర్రు, వేలూరు, మానుకొండ వారి పాలెం, తాతపూడి గ్రామములలో సర్వే రాళ్లు పాతే కార్యక్రమము పూర్తి అయినది. ప్రస్తుతము పోతవరం మరియు గోవిందపురం గ్రామములలో సదరు సర్వే రాళ్లు పాతే ప్రక్రియ జరుగుచున్నది. పోతవరం గ్రామం నందు జరుగుతున్న సర్వే రాళ్లు పాతే ప్రక్రియను తహశీల్దారు సుజాత పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు, చిలకలూరిపేట మండల సర్వేయరు, చిలకలూరిపేట గ్రామ రెవెన్యూ అధికారి, గోవిందపురం, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ ల పరిధిలో వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి

**శుభ తెలంగాణ :** స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024 లో భాగంగా ది.21.7.2023 నుండి జరుగుచున్న ప్రి రివిజన్ ఆక్టివిటీస్ డోర్ టు డోర్ జరుగుతున్న వెరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా 10వ వార్డు పరిధిలోని 163,164,165, పోలింగ్ కేంద్రాల పరిధిలో వచ్చిన పలు అభ్యంతరాలపై ఫీల్డ్ విజిట్ చేసిన అసిస్టెంట్ ఓటర్ నమోదు అధికారి మున్సిపల్ కమిషనర్ సిహెచ్ గోవిందరావు టౌన్ ప్లానింగ్ అధికారి కె సునీత బి ఎల్ ఓ లు రాజకీయ పార్టీలకు సంబంధించిన బిఎల్ఏలు తదితర మున్సిపల్ సిబ్బంది అయా పోలింగ్ స్టేషన్ పరిధిలోనీ బిఎల్ వోలు సూపర్వైజర్లు పాల్గొన్నారు.





# పేదలకి అండగా ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్లు..




**శుభ తెలంగాణ :**చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 17.08.2023 ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు ఎంతోమంది పేదల ఆకలి తీరుస్తున్నాయి. గడియార స్తంభం సెంటర్, ఎన్ఆర్టీ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ల వద్ద అనాథలు, నిరుపేదలు, యాచకులకు కడుపు నిండా భోజనాలు పెడుతున్నారు. చిలకలూరిపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా రెండు అన్న క్యాంటీన్ల వద్ద అన్నదానానికి విరాళం అందించారు. గంగా శ్రీనివాసరావుకు మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. గురువారం రెండు అన్న క్యాంటీన్ల ద్వారా 935 మందికి భోజన సదుపాయం కల్పించారు. రెండు అన్న క్యాంటీన్ల వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సేవలు అందిస్తున్నారు. గురువారం రెండు అన్న క్యాంటీన్ల వద్ద తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్ శంకర్ సింగ్, తదితరులు స్వచ్ఛందంగా సేవలు అందించారు.

# విద్యుత్ అధికారులతో సమావేశం నిర్వహించిన మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

**శుభ తెలంగాణ :**లిమియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో వీధి దీపాల ( శ్రీట్ లైట్స్) నిర్వహణ పై జిహెచ్ఎంసి విద్యుత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో వీధి దీపాలు ( శ్రీట్ లైట్స్) సక్రమంగా వెలిగెల తగిన చర్యలు తీసుకోవాలని ఆదికరులకు సూచించారు ఎద్దైన కాలనీలలో వీధి దీపాలు లేని యెడల, కొత్తవి ఏర్పాటు చేయాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి విద్యుత్ %ూజు% రామ్మోహన్ రావు, %జుజుూూ% శంకర్ , ప్రాజెక్ట్ ఇంజనీర్ హరిక్రిష్ణ, సూపర్ వైజార్స్ శ్రీనివాస్ , శివశంకర్ రెడ్డి , కలిల్ , ఇబ్రహీం



మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్తిలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో లబ్దిదారులకు లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్సులను పంపిణీ చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**శుభ తెలంగాణ :**రాజకీయాలకు సంబంధం లేకుండా తాను సేవ చేస్తున్నట్లు, తన వద్ద డబ్బులు లేనప్పటికీ, తన స్నేహితుల సహకారంతో వినూత్నంగా సేవా కార్యక్రమాలు తమ ఎర్రబెల్లి ట్రస్ట్ తరపున నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో యువతకు ఉచితంగా ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా డ్రైవింగ్ లైసెన్సుల జారీ కార్యక్రమం నిర్వహిస్తుండగా, ఈ రోజు పాలకుర్తి లోని క్యాంప్ కార్యాలయంలో ఉచిత లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్సులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, ఉషా దయాకర్ రావు గారి నేతృత్వంలో నిర్వహిస్తున్న ఎర్రబెల్లి ట్రస్టు వైద్య ఆరోగ్య శిబిరాలతో పాటు కరోనా కష్టకాలంలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ, ఉచిత కుట్టు శిక్షణ, ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ, ఉపాధి హామీ కూలీలకు లంచ్ బాక్సుల పంపిణీ, నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ, తాజాగా యువతకు డ్రైవింగ్ లైసెన్సుల పంపిణీ వంటి పలు కార్యక్రమాలను దిగ్విజయంగా చేపట్టినట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలకు తమ వద్ద డబ్బు లేనప్పటికీ మిత్రులు శ్రేయోభిలాషులు తమ కుటుంబ సభ్యులు తన పిల్లలు ఇస్తున్న డబ్బులతో ఇవన్నీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాను నిరంతరం ప్రజా సేవలో ఉంటూ, ప్రజలకు అందుబాటులో ఉంటూనే వారి ఆదరాభిమానాలతో ఎమ్మెల్యేగా గెలుస్తూ ఇవాళ మంత్రిగా ఉన్నానని ఇదంతా ప్రజల ఆశీర్వాదమేనని తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలు తనకి ఎప్పుడు ఉంటాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాలకు చెందిన డ్రైవింగ్ లైసెన్సులు పొందిన అభ్యర్థులు, సంబంధిత శాఖకు చెందిన అధికారులు, పలువురు ప్రజలు, పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు, ప్రత్యేకించి యువకులు పాల్గొన్నారు.

# కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయల సిబ్బంది ఇబ్బందులపై అధికారులకు వినతి పత్రం.అందజేసిన సిబ్బంది.





**శుభ తెలంగాణ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటినుండి ఎంతోమంది ముఖ్యమంత్రులు మారిన ప్రతిపక్ష పార్టీలు గెలుపొందిన కార్మికుల పట్ల ప్రభుత్వ ఉద్యోగుల పట్ల చిన్నచూపు చూస్తున్న దుస్థితి మనకు తెలిసిందే.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కిందిస్థాయి ఉద్యోగుల నుండి మొదలుకొని ఉన్నత ప్రభుత్వ ఉద్యోగుల వరకు మేలు చేస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని రాష్ట్ర ప్రభుత్వంలో వీఆర్ఏ.వీఆర్వో. ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన మాటా ముఖ్యమంత్రి కే.సి.అర్.మాటనిలుపుకున్నారని ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేసారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న సిబ్బంది పట్ల కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సాధించాలని కోరుతూ మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీలోని మున్సిపల్ కమిషనర్ శ్రీహరికి మరియు మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ కు మేనేజర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ సిబ్బంది వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణలు ఇబ్బందిగా మారాయని ఇందుకు గాను వేతనాలు పెంచుతూ తమను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు అధికారులను కోరినట్టుగా తెలిపారు. ఉదయం వచ్చినప్పటి నుండి సాయంత్రం వెళ్లే వరకు మున్సిపాలిటీలో ఉన్నటువంటి జనాభా సమస్యలన్నిటిని ఫైల్ చేస్తూ ఉన్నత అధికారులకు చేరవేయడంలో సిబ్బంది బాధ్యత ఎంతగానో ఉందని తమ పట్ల ప్రభుత్వం కూడా దృష్టి సారించాలని కోరుతున్నట్లుగా వారు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ తనవంతుగా జిల్లా అధికారులకు సమస్యను తెలియపరుస్తానని కష్టపడే సిబ్బందికి అధికారులు ఎప్పుడూ వెన్నంటూ ఉంటారని తమకు న్యాయం జరిగేలా తన కృషి ఉంటుందని తెలిపారు. చైర్మన్ శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ సిబ్బంది లేనిదే ఏ కార్యక్రమాలు జరగయని వారి శ్రమ. వారి కష్టం. చాలా ఉంటుందని ఉదయం లేచినప్పటి నుండి కల్లారా చూస్తున్నామని సిబ్బందికి కావలసిన విధి విధానాలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని మరియు ఎమ్మెల్యే గారితో కూడా చర్చించి అసెంబ్లీ వరకు తీసుకెళ్లేలా తాను కృషి చేస్తానని తన మున్సిపాలిటీ సిబ్బందికి తాను వెన్నంటు ఉంటూ సొంత ఇంటి పెద్దన్నగా ఉంటానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఆర్ ఆశయాల ను కొనసాగించాలి

**ఎంఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకుడు ఎం విక్రమ్ రెడ్డి**







**శుభ తెలంగాణ :** తొర్రూర్ మున్సిపా లిటీ కేంద్రము లోని స్థానిక పట్టణ అమ్మాపురము రహదారి కి గల స్థూపం వద్ద సిసలైన ఉద్యమాల వీరుడు. పోరాటాల కు నిలువెత్తు రూపం ముద్దం శ్రీనివాస్ రెడ్డి అని ఆయన ఆశయ సాధన కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంఎస్ఆర్,ట్రస్టు,వ్యవస్థాపకుడు ముద్దం విక్రం రెడ్డి అన్నారు.ఎంఎస్ఆర్ ట్రస్టు,ఏఐటియు సి ల ఆధ్వర్యం లో గురువారం డివిజన్ కేంద్రం లో దివంగత కమ్యూనిస్టు నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి ఎనిమిద,వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.శ్రీనివాస్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో రోగుల కు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భం గా ట్రస్ట్ వ్యవస్థాపకుడు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ.,చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు గా బతికిన శ్రీనివాస్ రెడ్డి కార్మికులు,యువత హక్కుల కోసం కడగా పోరాడారని గుర్తు చేశారు.ఆయా రంగాల లో పని చేస్తున్న కార్మికుల కు వేతనాల పెంపు కై యాజమాన్యాల ను ఎదిరించి పోరాడారని,కార్మిక ఉద్యమాన్ని నియోజక వర్గంలో బలోపేతం చేశాడని తెలిపారు.
సమాజంలో మార్పు కోసం నిరంతరం పరితపించిన ఉద్యమ నేత ఎంఎస్ఆర్ అన్నారు.శ్రీనివాస్ రెడ్డి జీవితాన్ని అధ్యయనం చేయాలని,ఆయన చూపిన మార్గం లో రాజకీయాల లో నూతన ఒరవడిని సృష్టించాలని కోరారు.స్వార్థం తో కూడిన నేటి రాజకీయ వ్యవస్థ లో నిజాయితీ గా రాజకీయాలు చేసి కడిగిన ముత్యం లా ఆయన నిలిచారని గుర్తు చేశారు.ఎన్నేళ్లు బతికామన్నది ముఖ్యం కాదని ఎంత మంది హృదయాల లో స్థానం సంపాదించుకున్నామన్నది ముఖ్యమని,శ్రీనివాస్ రెడ్డి చిన్న వయస్సులోనే,అమరుడైనప్పటికీ ప్రజల గుండెల లో ఆయన స్థానం,పదిలమని,తెలిపారు.కార్యక్రమం లో కార్మిక నాయకులు విజయ్,జి.లక్ష్మణ్,వీరన్న,మల్లన్న,మహేందర్,సురేష్,ఎల్లయ్య, వెంకన్న,తదితరులు,పాల్గొన్నారు.

# స్థానికేతరులకు కాకుండా స్థానిక వర్కింగ్ జర్నలిస్టులకే డబుల్ బెడ్ రూములను కేటాయించాలి

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని తప్పు త్రోవ పట్టిస్తున్న కొంతమంది జర్నలిస్టులు
- ఒకే సామాజిక వర్గానికి చెందిన జర్నలిస్టులు ఇతర వర్కింగ్ జర్నలిస్టులపై పెత్తనం చలాయించడం ఎంతవరకు సమంజసం



**శుభ తెలంగాణ :**అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకి డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని గురువారం మానుకోట జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టులు సంయుక్తంగా మాట్లాడుతూ తొర్రూర్ పట్టణ కేంద్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇచ్చే డబుల్ బెడ్రూంల విషయంలో అవకతవకలు జరిగాయని ఒక సామాజిక వర్గానికి చెందిన కొందరు జర్నలిస్టులు తమకు సంబంధించిన దగ్గర వారికి అక్రిడేషన్ లేని వారికి తమ దగ్గర సంబంధికులకు పేర్లు రాసి వీరే వర్కింగ్ చేస్తున్నారని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు నీటిపారుదల శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుకుతప్పుదోవ పట్టించే విధంగా నడుచుకుంటున్నారని పేర్కొంటూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో హయాంలో సుమారు 12 మంది జర్నలిస్టులకి పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్డీవో కార్యాలయం పక్కన వారికి స్థలాన్ని కేటాయించడం జరిగిందని అయినా కూడా ఇప్పుడు అన్నారం రోడ్ లోని డబుల్ బెడ్ రూమ్ లో మళ్లీ మొదటి వరుసలో వారే పేర్లు రాసుకొని ఇప్పుడు కూడా లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ దీనిపైన పూర్తి స్థాయిలో ఎంక్వయిరీ చేసి అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ ని కలిసిన వారిలో వెల్తూరి పూర్ణచందర్,మహమ్మద్ అమీర్, ధారవత్ రాజేందర్, పెందోట కిషన్ రావు మరియు ఇతర వర్కింగ్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**శుభ తెలంగాణ :**విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం జరిగింది.
బుధవారం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విశ్వకర్మలకు రుణ సదుపాయ పథకాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించడంతో గురువారం రోజు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆ సంఘం అధ్యక్షులు బండోజు ఉపేంద్ర చారి మాట్లాడుతూ.. రాష్ట్ర ఏర్పాటులో విశ్వబ్రాహ్మణుల పాత్ర మరువలేనిదని, కానీ రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల సంక్షేమాన్ని మరిచిందని, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ పేరు సైతం ఉచ్చరించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండగా కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ విశ్వకర్మ ఔన్నత్యాన్ని తెలుపుతూ విశ్వకర్మల జీవన స్థితిగతులను మార్చేందుకు సంక్షేమ రుణ పథకాన్ని ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయమని, అందుకు ప్రధాని నరేంద్ర మోడీకి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆరెందుల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు బండోజు ఉపేంద్ర చారి, జిల్లా సెక్రటరీ చిట్టిమల్ల రఘు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి పోలోజు వెంకటేశ్వర్లుతోపాటు తెలంగాణ విశ్వబ్రాహ్మణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్మెట్టు నూతన తాసిల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవం..



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :**అబ్దుల్లాపూర్మెట్ లో గురువారం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఆర్థిక, వైద్యశాఖ మంత్రి హరీశ్రావు, విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్రెడ్డిలు హాజరై రామోజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన అబ్దుల్లాపూర్మెట్ తహసీల్దార్ కార్యాలయం ప్రారంభించారు. అనంతరం రూ.5 కోట్ల 65 లక్షలతో నిర్మిస్తున్న లష్కర్గూడ బ్రిడ్జి నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కోట వెంకట్ రెడ్డి, బాటసింగారం రైతు సొసైటీ చైర్మన్ లెక్కల విఠల్ రెడ్డి, మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పూజారి చక్రవర్తిగౌడ్, సర్పంచ్ చెరుకు కిరణ్ కుమార్ గౌడ్, నాయకులు తోర్పునూరి దనుంజయ్ మాడుగుల రవీందర్ గౌడ్, మొగుళ్ల జీవన్రెడ్డి, గౌడ్, మొలుగు దానేష్, నల్లోల పాండు, గుండె రవీందర్, వేణుగౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ లు మంజూరు చేయాలి




**శుభ తెలంగాణ :**టేకులపల్లి బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ధరావత్ బాలాజీ నాయక్ అధ్యక్షతన టేకులపల్లి ఎమ్మార్వో ప్రజలందరికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు అర్హులైన గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలి తక్షణమే రైతు బంధు ఇవ్వాలి అర్హులైన వారందరికీ తగు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ తరఫున వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ధారావత్ బాలాజీ నాయక్ ఉపాధ్యక్షులు రాములు నాయక్ సురేష్ ప్రధాన కార్యదర్శి రమేష్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన పేదల కు డబల్ బెడ్ రూం ఇండ్లు మంజూర్ చేయాలని బిజెపి ధర్నా



**శుభ తెలంగాణ :**బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపు మేరకు ఈ రోజు తొర్రూర్ లో బిజెపి ఆధ్వర్యం లో స్థానిక తొర్రూర్ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరిగింది.అనంతరం డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కు అందజేయడం జరిగింది.ఈ సందర్భం గా బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పెదగాని సోమయ్య మాట్లాడుతూ అర్హులైన పేదల కు డబల్ బెడ్ రూం ఇండ్లు మంజూర్ చేయకుండ కెసిఆర్ సర్కారు పేదలను మోసం చేస్తోందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇప్పటి వరకు 4,కోట్ల ఇండ్లు కట్టించి పేదల కు అందించడం జరిగింది అని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం లో 1.25 లక్షల ఇండ్ల కు 13,500 కోట్ల రూపాయలు ఇచ్చిందని,హడ్కో ద్వార కూడ ఇండ్ల కోసం కోట్లాది రూపాయలు ఋణం గా ఇప్పించింది అని అయిన కూడ కెసిఆర్ సర్కారు మాత్రం పేదల కు డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇవ్వకుండ దగా చేస్తూ కేవలం ఓటు బ్యాంకు గానే వాడుకుంటుంది అని తెలిపారు.గృహ లక్ష్మి పదకం పేరు తో మరోసారి మోసం చేయడానికి కెసిఆర్ కుయుక్తులు పన్నుతున్నారని అని తెలిపారు.కట్టిన ఇండ్లు చాల నాసిరకం గా ఉంటున్నాయని,అవి ఎప్పుడు కూలిపోతాయో తెలియని దుస్థితి నెలకొంది అని తెలిపారు.ఒక్కో డబల్ బెడ్ రూం ఇంటికి లక్ష నుంచి రెండు లక్షల రూపాయలు వసూలు చేస్తూ బిఆర్ఎస్ నేతలు అక్రమాల,కు,పాల్పడుతున్నారు అని తెలిపారు.అర్హులైన పేదల కు డబల్ బెడ్ రూం ఇండ్లు అందే వరుకు బిజెపి పోరాటం,చేస్తుందని,తెలిపారు.కార్యక్రమం లో బిజెపి పాలకుర్తి నియోజక వర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, తొర్రూర్ అర్బన్, రూరల్ మండలం అధ్యక్షులు పల్లె కుమార్,బొచ్చు సురేష్, ఎస్.సి.మోర్చ,మహబూబాబాద్ పార్లమెంట్ ఇంఛార్జ్ అలిసేరి రవిబాబు,పైండ్ల రాజేష్,విజయ్ కుమార్, వినయ్ శర్మ,జలగం రవి,గట్ల.భరత్,కాగు.నవీన్,నూక.నవీన్,సంతోష్,శివ,శ్రీనివాస్,కొండ.రాజు,తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతను పాటించాలి

**చింతపల్లి టిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల శంకర్**



**శుభ తెలంగాణ :**మండల కేంద్రంలోని ప్రతి ఒక్క వీధిలో చెత్త చేదరం లేకుండా గ్రామాన్ని పరిశుభ్రత ఉంచాలని నల్ల శంకర్ తెలిపారు ఇదేవిధంగా గ్రామంలో ఏలాంటి సమస్యలు ఉన్న అధికారులు గానీ నాయకులు గానీ పట్టించుకోవాలి దీనివల్ల ప్రజలు చాలా అనారోగ్యానికి గురవుతారు ఇలాంటి చెత్త లేకుండా అన్ని విధులలో పరిశీలించి సక్రమంగా చూడాలి

# దోచినంత దోచుకో దాచినంత దాచుకో అన్నట్టుగా ఉంది బిఆర్ఎస్ ప్రభుత్వ వైఖరి

- ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



**శుభ తెలంగాణ :**భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపుమేరకు పేద ప్రజలకు డబల్ బెడ్ రూములు కేటాయించాలని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రాష్ట్రం స్థానిక సంస్థల అధ్యక్షులు,రాష్ట్ర ఎంపీపీల పోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిధులు,నియామకాలు అని కళ్లీ బుల్లి మాటలు చెప్పి పేద ప్రజలను మభ్యపెట్టే మోసం చేస్తున్నారని అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలైనా రాష్ట్రంలో కానీ, జిల్లాలో కానీ, ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదన్నారు.మళ్లీ ఇప్పుడు ఎలక్షన్లు వస్తున్న సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని బీసీ బంధు,మైనార్టీ బంధు,దళిత బంధు, గిరిజన బంధు అని మాయమాటలు చెబుతూ ఉచిత హామీలు ఇస్తుందని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం బీఆర్ఎస్ పార్టీకి అలవాటు లేదని ఎద్దేవా చేశారు.రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీకి ఒక అవకాశం ఇచ్చి గెలిపించండి, డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పడగానే అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మరియు రేషన్ కార్డులు,పెన్షన్లు, ఉద్యోగాల భర్తీ చేస్తామని మీడియా ద్వారా హామీ ఇచ్చారు.

# పల్లె దవఖాన అభివృద్ధి కోసం విరాళం

- గతంలో బలగం సినిమా ప్రదర్శన కోసం కూడా సహాయం
- పట్నంలో స్థిరపడ్డ ఊరి ప్రజల కోసం విరాళాలు



**శుభ తెలంగాణ :**ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని అన నినాదానికి అర్థం ఇచ్చే విధంగా యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన మన్నెం వెంకట్ రెడ్డి నిర్మల యొక్క కుమారుడైన మన్నెం నవీన్ కుమార్ రెడ్డి–కోమల్ ఉద్యోగరీత్యా కెనడాలో స్థిరపడినప్పటికీ తన మాతృభూమి భూమిపైన ఉన్న ప్రేమతో తన పుట్టిన ఊరు మీద ఉచ్చ్వాసతో గ్రామంలోని పల్లె దావఖానకు అభివృద్ధి కోసం పదివేల రూపాయల విరాళాన్ని తన తల్లిదండ్రుల చేత డాక్టర్ జ్యోతి కి ఆర్థిక సహాయంగా అందజేశారు. తమ ఊరి ప్రజల బాగోగుల కోసం పల్లె దవఖానలో అవసరమైన మౌలిక వసతుల కోసం తనకున్న దయార్థ హృదయంతో ఊరి ప్రజలకు ఆసుపత్రిలో కొన్ని మౌలిక వస్తువుల కోసం ఈ యొక్క విరాళాన్ని ఇచ్చినట్టు ఆయన తెలియజేశారు. అదేవిధంగా గతంలో ఊరి ప్రజల కోసం బలగం సినిమా ప్రదర్శన కోసం కూడా ఆయన సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సువర్ణ కుమారి ఎంఎల్ హెచ్పి వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్తలు మమత సుజాత అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసం దళితులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రిమల్లారెడ్డి

- తీవ్రంగా ఖండించిన ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి
- దళిత ముఖ్యమంత్రి ఎటుపాయే
- దళితులకు మూడెకరాలు ఎటుపాయే
- దళిత బంధు ఎటుపాయే
- ఇవన్నీ హామీలు నెరవేర్చకుండా దళితుల భూమి లాక్కోవాలని చూస్తున్నారు
- రేక్కడితేనే డొక్కాడని పేద ప్రజల భూములు ఎలా లాక్కుంటారు
- పేద ప్రజల భూములతో వ్యాపారం చేయొద్దు



**శుభ తెలంగాణ :**మేడ్చల్ జిల్లా మేడ్చల్ మండల్ నూతనకల్ గ్రామంలో 472 సర్వేనెంబర్ భూమిని ఏడో తారీఖు నాడు అసెంబ్లీలో మైనారిటీల స్మశాన వాటిక కేటాయించడాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, రాష్ట్ర స్థానిక సంస్థల అధ్యక్షులు ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు నూతనకల్ గ్రామ భూమి బాధితుల దగ్గరికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీలో స్మశాన వాటిక భూమిని కేటాయించగానే అధికారులు ఆగమేఘాలమీద అని పనులు పూర్తి చేశారని 472 సర్వే నంబర్లు భూమి పూర్తిగా దళితులకు సంబంధించిందని, 70 కుటుంబాలకు సంబంధించిన భూమి ఒక్కో కుటుంబానికి 1/2 ఎకరం నుంచి ఎకరం భూమి ఉందని వారు దాదాపు 100 సంవత్సరాల నుంచి ఈ భూమిపైనే సాగు చేసుకుని బ్రతుకుతున్నారని భూమికి రైతుబంధు కూడా వస్తుందని కానీ స్థానిక ఎమ్మెల్యే మంత్రి మల్లారెడ్డి ఆదేశాల మేరకే ఈ భూమిని మైనారిటీ స్మశాన వాటికకు అప్పగించారని ఈ భూమిపై వందల సంవత్సరాలకు సంబంధించిన పురాతనమైన ఆలయాలు ఉన్నాయని ఇవన్నీ మర్చిపోయి మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారని ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని ప్రజలు ప్రేమ ఉంటే సిటీలో 100 ఎకరాల భూమి ఉందని. ఒక ఎకరం 100 కోట్లకు అమ్ముకోకుండా ఆ భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు. రేక్కాడితేనే డొక్కాడని పేద ప్రజల భూములు ఇలా లాక్కుంటారని భూములపై వ్యాపారం చేయొద్దని మీరు ఏం అభివృద్ధి చేశారు ప్రజలకే తెలుసని ఇంత అవినీతి త్వరలో ప్రజలు కూడా గుర్తించారని త్వరలోనే ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్తారని. ఇచ్చిన హామీలు మర్చిపోయి దళితుల భూములను ఎలా గుంజుకుంటారని దీని పూర్తిగా ఖండిస్తున్నామని త్వరలోనే పరిష్కారం చేయకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన ఉధృతం చేస్తారని మీడియా ద్వారా తెలియజేశారు

# నా జీవితం ప్రజా సేవకె అంకితం -ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**ఈరోజు పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించి ఆరు మండలాల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం పాలకుర్తి – రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఝాన్సీ రెడ్డి గారు హాజరైనారు. ఈ సమావేశంలో మండలాల వారీగా అన్ని గ్రామాలలోని అన్ని అనుబంధ కమిటీల సభ్యుల ద్వారా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ప్రస్తుత పరిస్థితిని పూర్తిస్థాయిలో చర్చించి భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం చేపట్టబోయే అన్ని కార్యక్రమాల గురించి ఝాన్సీ రెడ్డి గారు ప్రణాళికను వివరించడం జరిగింది. అనంతరం ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ నాడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఝాన్సీ రాణి గారు తిరుగుబాటు చేసి మన స్వాతంత్ర్య పోరాటంలో ముందుండి మనందరికీ విముక్తి కలిగించారు. అదేవిధంగా ఇక్కడ అనునిత్యం అధికారం మరియు డబ్బు సంపాదన అనేది లక్ష్యంగా పెట్టుకొని ఎంతోమందిని ఎన్నో ప్రలాభాలకు గురిచేసి ఎన్నో కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసి అధికార బలంతో లొంగదీసుకుని చిత్రహింసలకు గురి చేస్తున్న దయాకర్ రావు గారిని నాటి ఝాన్సీ రాణి లాగా నేటి ఝాన్సీ రెడ్డి కచ్చితంగా వారి రాక్షస పాలనను అంతం చేసే విధంగా పోరాడుతుంది అని అన్నారు. అదేవిధంగా గత 30 సంవత్సరాలుగా ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎన్నో బాధలకు ఇబ్బందులకు ఎదుర్కొని ఎన్ని రకాలుగా ఇబ్బందులు ఎదురైన పార్టీ కోసమే ప్రాణంగా పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఈ మూడు నెలలు కష్టపడి పని చేసి మా కాంగ్రెస్ పార్టీ జెండాను ఈ పాలకుర్తిలో ఎగురవేసే విధంగా అందరు సైనికుడి లాగాకష్టపడి పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొని ముందుకు వెళ్దామని అన్నారు. ఎవరు ఎవరికి భయపడొద్దు అని రంగాల ప్రజలకు న్యాయం చేసే విధంగా అన్ని వర్గాల ప్రజల కొరకు నేను కృషి చేస్తానని అన్నారు. నా జీవితం పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం కోసమే అంకితం చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమ్యా నాయక్ నాయక్ మరియు సత్యనారాయణ ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు జిల్లా సీనియర్ అన్ని అనుబంధ సంఘాల నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకులు లతోపాటు వెయ్యిమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని.

ఎమ్మెల్యే రెడ్యానాయక్





**శుభ తెలంగాణ :**తెలంగాణ ప్రభుత్వం సంక్షేమం పథకాలతో ప్రజలందరూ సంతోషం గా ఉన్నరని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో తెరాస ఎమ్మెల్యేల గెలుపు ఖాయమైని ఉద్ఘటించారు." గ్రామాలకు ఎమ్మెల్యే"కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ఉయ్యాలవాడ, గుర్రాలగుంట తండా, టేకుల తండా, సత్య తండా, చాంప్ల తండా గ్రామ పంచాయతీల్లో పర్యటించారు.ఈ సందర్భంగా పలు సీసీ రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ సర్పంచుల,అధికారలు . ప్రజా ప్రతినిధులు,బొబ్బాల ఉపేందర్ యూత్ సభ్యులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు నిస్వార్థమైన సేవలందిస్తు, ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నామని చెప్పారు. దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి, మైనారిటీ బంధు ను అర్హులందకీ అందిస్తామని, గృహలక్ష్మి లబ్ధిదారులను మరో వెయ్యి మందికి ఇవ్వాలని సీఎం కేసీఆర్ను కోరినట్లు చెప్పారు. రాష్ట్రం రాబంధుల చేతుల్లోకి, మతవాదుల హస్తాల్లోకి వెళ్లకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నా రు. రానున్న వంద రోజుల్లో పార్టీ యంత్రాంగం కీలకంగా వ్యవహరించాలని, అప్రమత్తంగా లేకపోతే ఆగమైపోతామని సూచించారు. కేసీఆర్ మూడోసారి సీఎం అవుతున్నారని, ఇందులో ఏమాత్రం అనుమానం లేదని స్పష్టం చేశారు . 200 కోట్లతో నియోజకరవ్గ అభివృద్ధి ఫలాలు తీసుకోచ్చామని మరో 18 కోట్ల నిధులు కావాలని సీయంని విన్నవించునునట్లు వివరించారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో ముందున్నదని, రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు మనకే ఉందని పార్టీ స్పష్టం చేసారు. యుద్ధానికి తయారైన సైనికుల్లా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రభుత్వ పథకాలపై ఇంటింటా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు అసత్యప్రచారం చేస్తున్నాయని, వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎంపీపీ బాలు నాయక్, జెడ్పీటీసీ కమల రామనాథం,బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నున్న రమణ,మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, సర్పంచులు నున్న జయలక్ష్మి జగన్, ఎంపీటీసీ నున్న మల్లిఖార్జున్,రామరావు, సర్పంచ్ పాండు నాయక్, సర్పంచ్ బానోత్ జానకీ వెంకట్రాం,నాగేశ్వర రావు, రామ్ చంద్ నాయక్, ఉప సర్పంచ్ మోహన్, ఇస్లావత్ గోపీచంద్, చిక్క సత్యనారాయణ, సత్తి రెడ్డి,రాయల వెంకటేశ్వర్లు, వాంగుడోత్ వీరన్న, కోటిలింగం, హైమవతి,నాగమణి, పాల్గోన్నారు.

# ఎస్బిఐ బ్యాంకు సర్వీస్ పాయింట్ ప్రారంభం



**శుభ తెలంగాణ :**టేకులపల్లి మండలంలో ఎస్బిఐ కస్టమర్ సర్వీస్ పాయింట్ ప్రారంభించడం జరిగినది దానికి ముఖ్య అతిథులుగా ఎస్బిఐ మేనేజర్ అనిల్ కుమార్ మరియు పే పాయింట్ ఏరియా మేనేజర్ కిషోర్ మరియు ఎస్బిఐ స్టాఫ్ నాగరాజు గ్రామ సర్పంచ్ సరిత శ్రీనివాస్ వార్డు సభ్యులు భానుచందర్ గ్రామ పెద్దలు గుడిపూడి మోహన్ రావు గుడిపూడి కృష్ణార్జునరావ్ మూడు వెంకటేశ్వర్లు ప్రకాష్, రాయల సతీష్ మరియు గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారుద

# అర్హులైన నిరుపేదలకు డబల్ బెడ్ రూములు ఇవ్వాలి..

బిజెపి పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా సామ రంగారెడ్డి, కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**హయత్ నగర్ తాసిల్దార్ ఆఫీస్ వద్ద బిజెపి ధర్నా హయతనగర్ డివిజన్ పరిధిలో నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను తెలంగాణ ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని తాసిల్దార్ ఆఫీస్ వద్ద బీజేపీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎల్బీనగర్ ఇంచార్జ్ సామ రంగారెడ్డి, బీజేపీ కార్పొరేటర్లు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల జీవితాలతో గత 9 సంవత్సరాల నుండి ఆటలాడుతుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన వారికి ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వడం చేతకాదు కాని అమాయకులైన వృద్ధురాలికి పెన్షన్ వస్తున్న వారిపైన డెత్ సర్టిఫికెట్ క్రియేట్ చేసి పెన్షన్ రాకుండా చేయడం సిగ్గుచేటు అని అన్నారు. వచ్చేసారావత్రిక ఎన్నికల్లో మిమ్మల్ని ఇంటి వాటా పట్టిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి కార్పొరేటర్లు, బీజేపీ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రాల కుంట, టేకుల తండా గ్రామంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటన



**డోర్నకల్ ఆగస్టు 17 శుభ తెలంగాణ :** దేశంలోని ఎక్కడ లేని పథకాలు తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు ఫలాలు అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు గురువారం పర్యటనలో భాగంగా గుర్రాలకుంట టేకుల తండా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు తో కలిసి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. కార్యకర్తలు ప్రజలు ఆట పాటలతో కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో రైతుబంధు రైతు బీమా ఉచిత విద్యుత్ రైతు రుణమాఫీ కెసిఆర్ కిట్ నిరుపేదలకు మూడు లక్షలతో గృహ లక్ష్మి పథకం క్రింద ఇండ్లు మంజూరి ఇస్తున్నామని అన్నారు , దళిత బంధు బిసి బందు లక్ష రూపాయలు ఇస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలు నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నున్న రమణ , మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, మున్సిపాలిటీ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, జెడ్పిటిసి కమల రామనాథం, మాజీ జెడ్పిటిసి గొల్ల చర్ల సత్తిరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, సర్పంచ్ జానకి వెంకట్రాం, గ్రామ పార్టీ అధ్యక్షులు రామ్ చంద్, ఉప సర్పంచ్, ఇస్లావత్ గోపిచంద్ , భానోత్ బాసు, మాలోత్ వినోద్ కుమార్, మాలోత్ నందు, గ్రామ సీనియర్ నాయకులు పార్టీ పెద్దలు ప్రజలు వార్డ్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం



**శుభ తెలంగాణ :**మండల పరిధిలోని సింగూర్ గ్రామ కాంగ్రెస్ నాయకుడైన మచుకూరి మొగలయ్య తల్లి బుధవారం నాడు పరమపదించారు.విషయం తెలుసుకున్న దామోదర్ రాజనర్సింహ మరియు వారి కుమార్తె త్రిష గురువారం నాడు సింగూరు గ్రామానికి వచ్చి జోగమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి ,జీవన్ రెడ్డి, గోవర్ధన్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉదయ్ కుమార్ యువ నాయకులు సాజిద్,శ్రీకాంత్ గౌడ్,మహేష్ గౌడ్,భవాని ప్రసాద్,శ్రీకాంత్,ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నీటి సమస్య పై పట్టించుకునే నాధుడే లేడు- ఎంపీపీ వైయస్సార్

- రోజంతా అక్కడే ఉండి వంట వార్పు చేసుకుని పనులు పరిశీలన



**శుభ తెలంగాణ :**శామీర్పేట్ చెరువు దగ్గర మంచినీళ్ల పైపులైన్ పగిలిపోవడంతో గత 16 రోజుల నుండి మేడ్చల్ నియోజకవర్గం లో పలు ప్రాంతాలలో నీటి సరఫరా ఆగిపోవడంతో ముఖ్యంగా ఘట్కేసర్ మండల ప్రజలు మంచినీరు లేక తీవ్ర అవస్థ పడుతున్నారని ఇట్టి విషయమై ఘట్కేసర్ ఎంపీపీ వైయస్సార్ పైప్ లైన్ పగిలిన ప్రదేశాన్ని పరిశీలించి ముందు ముందు డామేజ్ అవకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి 16 రోజులు కావస్తున్న మరమ్మతులకు నిధులు కేటాయించకపోవడం వలన ఇన్ని రోజుల సమయం పడుతుంది. దీనిపై స్థానిక ఎమ్మెల్యే మంత్రి మల్లారెడ్డి పట్టించుకోకపోవడం దురదృష్ట కరం.గ్రామాలలో ప్రజలు నీరు లేకపోవడం వలన చాలా ఇబ్బందులు గురవుతున్నారు. దీనిపై అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వారు కూడా మేము ఏమి చేసేది లేదు అని చెబుతున్నారు. త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు నీరు ఇవ్వకపోతే ఇక్కడే కూర్చుని ధర్నా చేస్తానని చెప్పారు. ఇప్పటికైనా దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి ఇట్టి సమస్యను పరిష్కారం చేయాలని కోరారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలకెనా పథకాలు ..?



**శుభ తెలంగాణ :**ఉమ్మడి పుల్కల్ మండలం పోసన్పల్లి గ్రామంలో మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ కుమార్తె త్రిష దామోదర్ గురువారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ బిఆర్ఎస్ వైఫల్యాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని పేదలను ఆదుకుంటుందని గ్యాస్ సిలిండర్ 500 కు ఇంట్లో ఇద్దరికీ పెన్షన్ రైతులకు రెండు లక్షల ఏకకాలంలో రుణమాఫీలాంటి పథకాలు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని ప్రజలకు తెలియజేశారు.అలాగే ప్రస్తుత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ అర్హులందరికీ కాకుండా బారాస పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో చౌటకూర్ మండల పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ,మాజీ జెడ్పిటిసి సభ్యులు సుభాష్ రెడ్డి,సీనియర్ నాయకులు రామా గౌడ్,రఘునాయక్,ఆబేద్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు రోజు రాత్రి ఎల్బీనగర్ లో దారుణం...! రాత్రంతా పోలీస్ స్టేషన్లో మహిళాపై థర్డ్ డిగ్రీ...!!

- మహిళపై దాడి కేసులో హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ సస్పెండ్..
- ఓవైపు కామాంధులు దాడి చేస్తుంటే..! మరోవైపు రక్షించాల్సిన రక్షకభటులే దాడి...!!




**శుభ తెలంగాణ :** మహిళలు ఒంటరిగా నడవలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఓవైపు కామాంధులు దాడి చేస్తుంటే.. మరోవైపు రక్షించాల్సిన రక్షకులే దాడి చేయడం శోచనీయం. ఎల్బీనగర్ లో దారుణ ఘటన చోటు చేసుకుంది. మహిళల కోసం ఎన్ని చట్టాలను తీసుకొచ్చినా అవి పేరుకు మాత్రమే ఉంటాయి. తప్ప అమలుకు నోచుకోవడం లేదు. మహిళల పట్ల ఎవ్వరైనా అమానుషంగా ప్రవర్తిస్తే పోలీసులను ఆశ్రయిస్తారు. అలాంటిది పోలీసులే మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే న్యాయం ఎవరినీ అడగాలి. రాత్రి మహిళ ఒంటరిగా కనిపిస్తే జాగ్రత్తలు చెప్పి పంపించాల్సిన పోలీసులే నకరకయాతన చూపించారు. రాత్రి ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న మహిళపై పోలీసులు జులుం ఇప్పుడు సంచలనంగా మారింది. ఆమెను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వెళ్లడమే కాకుండా.. ఆమెపై రాత్రి అంతా థర్డ్ డిగ్రీని ఉపయోగించిన అమానుషకరమైన ఘటన హైదరాబాద్ నడిబొడ్డున చోటు చేసుకుంది. మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీ నంది హిల్స్ కాలనీ, రోడ్డు నెంబర్ 4లో వరలక్ష్మి నివాసం ఉంటుంది. వరలక్ష్మి, భర్త శ్రీను కొన్ని నెలల క్రితమే చనిపోయాడు. వరలక్ష్మి కి ఒక కూతురుంది. కూతురికి ఈ మధ్యనే పెళ్లి కుదిరింది. వరలక్ష్మి కూతురు పెళ్లి కోసం ఎల్బీనగర్ నుంచి సరూర్ నగర్ రోడ్డు వైపులోని బంధువుల ఇంటికి డబ్బులు తీసుకురావడానికి వెళ్లింది. డబ్బులు తీసుకొని ఆగస్టు 15 మంగళవారం రాత్రి తిరిగి ఎల్బీనగర్ సర్కిల్ లో పోలీసులు అడ్డుకున్నారు. ఎక్కడి నుంచి వస్తున్నావని ప్రశ్నించారు. వరలక్ష్మి వివరాలు చెప్పినా పోలీసులు వినలేదు. నీ సంగతి తెలుసులే అంటూ పోలీస్ వాహనం ఎక్కాలని కోరారు. వరలక్ష్మి తన కూతురు ఇంట్లో ఉందని నేను ఏ తప్పు చేయలేదని కోరింది. అయినా పోలీసులు వినకుండా ఆమెను తన వాహనంలో ఎక్కించుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఆమెను చిత్ర హింసలకు గురి చేయడమే కాకుండా.. రాత్రి అంతా పోలీస్ స్టేషన్ లోనే ఉంచి థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. ఆమె ఎదురు తిరిగితే నీ సంగతి తెలుసు అంటూ ఇబ్బందులకు గురి చేశారని బాధితురాలు వాపోయింది. ఉదయం 7 గంటలకు ఇంటికి పంపించారని తెలిపింది. పోలీసులు తనపై ఎందుకు అలా అమానుషంగా ప్రవర్తించారో తెలియదని కన్నీరుమున్నీరు పెట్టింది.

**రాచకొండ కమిషనర్ డిఎస్ చౌహాన్ తెలిపిన వివరాల ప్రకారం...**

ఎల్బీనగర్ చౌరస్తాలో సాధారణ ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులను కలుగ చేసిన ముగ్గురు మహిళలను 16వ తేదీ తెల్లవారుజామున ఎల్‌బీనగర్ పీఎస్‌కు, పెట్రోలింగ్ పోలీసులు తీసుకెళ్లారు. వారిపై ఐపీసీ సెక్షన్ 290 కింద కేసు నమోదు చేసి, అనంతరం కోర్టులో హాజరుపరిచారు. అయితే, ఒక మహిళ కుటుంబ సభ్యులు, సన్నిహితులు ఆమెపై పోలీసుల దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై స్పందించిన రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్. చౌహాన్ విచారణ ఆదేశించి, నివేదికను తెప్పించుకుని, మహిళపై దాడికి పాల్పడ్డ హెడ్ కానిస్టేబుల్ శివశంకర్, మహిళా కానిస్టేబుల్ సుమలతపై సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.

# తెలంగాణ రాష్ట్రం దేశంలో అన్ని రంగాల్లో నంబర్ వన్



- తెలంగాణకు దీపం లాంటి కేసీఆర్
- ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతంతో ప్రజలకు మెరుగైన వైద్యం
- నియోజకవర్గంలో రూ. 68.21 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం
- ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు
- విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి ,
- జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే కిషన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్రం దేశంలోని తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుంటూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు.కేసీఆర్ నాయకత్వంలో దేశానికి అన్నం పెట్టే రాష్ట్రంగా తెలంగాణ ఎదిగిందని మంత్రి హరీశ్ రావు అన్నారు. దీపం లాంటి కేసీఆర్ ఉండగా చీకటి కాంగ్రెస్, బీజేపీ కావాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో కరెంటు కోతలున్నాయని హరీశ్ ఎద్దేవా చేశారు

గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజక వర్గ వ్యాప్తంగా 68.21 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు, రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిలతో కలిసి చేశారు.ఈ సందర్బంగా అబ్దుల్లాపూర్ మెట్‌లో రూ.2.5 కోట్లతో నిర్మించిన తహసీల్దార్ కార్యాలయం భవనమును ప్రారంభోత్సవం చేశారు. రూ.5 కోట్ల రూపాయలు నిధులతో లష్కర్ గూడ వద్ద నిర్మించనున్న వంతెనకు శంకుస్థాపన చేశారు తుర్కయంజాల్ మున్సిపాలిటీ ప్రజలకు తాగు నీరు అందించేందుకు తొర్రూర్, కమ్మగూడ గ్రామాల మధ్య రూ.8 కోట్ల నిధులతో నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు ప్రారంభోత్సవం చేశారు.

ఇంజాపూర్ వద్ద రూ.3.15 కోట్లతో నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన, రూ.16కోట్ల నిధులతో తుర్కయంజాల్ నుంచి నాదర్‌గుల్ వరకు నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

అనంతరం బొంగూళూరు క్రాస్ రోడ్డు వద్దనున్న కళ్లెం జంగారెడ్డి ఫంక్షన్ హాలు నందు ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసుకున్న తర్వాత ప్రతి రంగంలో అభివృద్ధి చేసుకుంటూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ నిలిచింది అని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ గర్భిణీ స్త్రీలకు రక్తహీనత లేకుండా పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆలోచన చేసి కెసిఆర్ న్యూట్రీషన్ కిట్ అందించడం జరుగుతున్నదని తెలిపారు.

కెసిఆర్ కిట్,అమ్మ ఒడి

కళ్యాణా లక్ష్మి/షాదీముబారక్, ఆరోగ్య లక్ష్మి, గృహ లక్ష్మి పథకాలు మహిళలకే అందజేయడం జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు సాగునీరు రైతుబంధు రైతు బీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి రైతులు ఎటువంటి ఇబ్బంది లేకుండా వ్యవసాయం చేయుటకు సహాయం అందించడం జరుగుతున్నదని అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు అన్నం పెట్టే రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని తెలిపారు. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసుకొని మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. రంగారెడ్డి జిల్లా మెడికల్ కాలేజీ మహేశ్వరం ఇబ్రహీంపట్నం నియోజక వర్గం ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా ద్వారా కేవలం మహిళలకే అన్ని రకాల వైద్య సేవలు అందించడం జరుగుతున్నదని తెలిపారు.అనంతరం మంత్రి మహిళా సంఘాలకు

8 వందల 11 కోట్ల 2 లక్షల 77 వేల రూపాయలు,

2 వందల 73 కోట్ల 66 లక్షల రూపాయల రుణాల చెక్కులను అందించారు.

అబ్దుల్లాపూర్‌మెట్‌లో తహసీల్దార్ కార్యాలయం భవనమును ప్రారంభించిన తర్వాత కళ్యాణా లక్ష్మి ఫైలు పై తహసీల్దార్ తో మంత్రి హరీష్ రావు సంతకం చేయించారు.అనంతరం యాచారం మండలంలోని 30పడకల ప్రభుత్వ ఆసుపత్రికి 2కోట్ల రూపాయల నిధులతో శంకుస్థాపన చేశారు.ఈ పర్యటనలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనిత హర్ నాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హరీష్, ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత్ రెడ్డి, రామోజీ ఫిల్మ్ సిటీ సంస్థ ఎండీ కిరణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ప్రభాకర్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్షేమ మల్లేష్, యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు

అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ టీ . వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా వలిగొండలోని తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ జనరల్ విజిట్లో భాగంగా కార్యాలయ సిబ్బందికి ధరణి మరియు అధికారులకు తగు సూచనలు చేయడం జరిగిందని అన్నారు. మండలంలోని నాగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అక్కడ జరుగుతున్న గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణ పై పంచాయతీ కార్యదర్శి అశ్విని నీ ఆరా తీశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమాన్ని పరిశీలించి మొక్కను సంరక్షించాలని ఆయన ఎంపీడీవో లెంకల గీతారెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ రాజేశ్వర్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్, లక్ష్మీకాంత్ కుమార్, వై విక్రమ్ బాబు ,విజయకుమార్ ,సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన బోర్లు ప్రారంభం



**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి అడ్డగుడూరు మండల పరిధి బొడ్డుగూడెం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఎంపీపీ నిధులతో వేసిన రెండు బోర్లను ఎంపీపీ దర్శనాల అంజయ్య జడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడ్డగుడూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ వేంపల్ల రజిత నర్సిరెడ్డి,ఉప సర్పంచ్ చుక్క బాబు,గ్రామశాఖ అధ్యక్షుడు రేఖల ఇమాన్యుల్,వార్డు మెంబర్లు సమ్మెట స్వామి,గ్రామ పంచాయతీ కోఆప్షన్ సభ్యుడు యానాల నర్సిరెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంపల్ల జనాప రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, దండేపల్లి సోమయ్య, బిఆర్ఎస్ నాయకుడు గుగ్గిల్ల భరత్ కుమార్,కూర్మిళ నర్సయ్య,గుగ్గిల్ల కరుణాకర్,శ్రీరాముల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ కేంద్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్నా సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద రిక్వెస్ట్ బస్టాండ్ ను పూర్తి స్థాయిలో నిర్మాణం చేయాలి
- వలిగొండ మండల వ్యాప్తంగా విద్యార్థులకు సరిపడా బస్సులు నడపాలి
- వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు

**శుభ తెలంగాణ :**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ మండల కేంద్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్నట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు ముఖ్యంగా మండల కేంద్రానికి విద్యార్థులు చదువుల రీత్యా రావడానికి బస్సులు సరిపడలేక ఆటోలకు రావాల్సిన పరిస్థితి ఉందన్నారు వెంటనే మండల వ్యాప్తంగా విద్యార్థులకు అనుకూలంగా సరిపడా బస్సులు నడపాలి అన్నారు అదేవిధంగా మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద 9 సంవత్సరాల క్రితం రిక్వెస్ట్ బస్టాండ్ మంజూరు కావడం జరిగింది ఈ బస్టాండ్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలన్నారు అదేవిధంగా తెలంగాణ మోడల్ స్కూల్ సంబంధించిన బీటీ రోడ్డు కూడా మంజూరు కావడం జరిగింది రోడ్డు వేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందన్నారు ఈ బీటీ రోడ్డు వెంటనే వేయాలి అన్నారు అదేవిధంగా వలిగొండ పేరుతో బీబీనగర్ లో కొనసాగుతున్న ఎస్సీ,బీసీ గురుకుల హాస్టల్ లను వలిగొండ లోనే సొంత భవన నిర్మాణం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు వేముల జ్యోతిబాస్ మండల నాయకులు చేగురి లక్ష్మణ్ వంశీ,సాయి,ప్రసాద్,శివమణి,మనోజ్,కటంరాజ్ తదితరులు పాల్గొన్నారు

# గృహ లక్ష్మి పథకం పై పంచాయతీ కార్యదర్శిలతో సమావేశం..



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలనకు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి గృహలక్ష్మి పథకంపై అవగాహన కల్పిస్తూ వారికి సలహాలు సూచనలు చేశామని ఎంపిడిఒ వెంకటేశ్వర్ రావు తిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామ్మోహన్ రావు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు పంచాయతీ అధికారి బ్రహ్మం, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో ను కలిసిన నాయకులు



**శుభ తెలంగాణ :**గీసుగొండ మండల ఎమ్మార్వో గా ఎండి రియాజుద్దీన్ ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా. పిఎన్జీవోస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్. కార్యదర్శి వేణుగోపాల్. జిల్లా సంఘం. ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వార్డు మెంబర్ మృతి..

**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని చిన్న గౌరారం గ్రామంలో గ్రామ పంచాయతీ 6వ వార్డు సభ్యురాలు దుంపల బాలవ్వ 55 కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతు గురువారం ఉదయం మరినించి నట్టు అమేకుటు%శీ%బా సభ్య లు తెలిపారు విషయం తెలుసుకున్న గ్రామసర్పంచ్ అనసూయ శంకర్ ఉప సర్పంచ్ సాయిలు బీ.అర్.ఎస్ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు హన్మంతు రావు పటెల్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఎస్ రాములు మరియు వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు అంత్యక్రియలు పాల్గొన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అధైర్య పడవద్దు అని మేమున్నామంటూ భరోసా ఇచ్చారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com